# రాజన్న ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ పట్టుదల



2లో..

- రాజన్న కోడెలపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్
- సీఎం ఆదేశాలతో గోశాలను పరిశీలించిన ఓఎస్డీ శ్రీనివాస్


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

సోమవారం 1, జూలై 2024 పేజీలు : 4





## రఘునాథపల్లి మండలాన్ని రెండు సంవత్సరాలలో

# ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- ✦ ముగిసిన చివరి మండల సర్వసభ్య సమావేశం
- ✦ స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

మండల పరిషత్ పాలకవర్గం చివరి సర్వసభ్య సమావేశ మందిరంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు, ఈ సమావేశానికి స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఐదేళ్లలో జరిగిన ఏ మండల సర్వసభ్య సమావేశానికి అప్పటీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరైన దాఖలాలు లేవు.. ఐదేళ్ల పాటు ప్రజాప్రతినిధులుగా పెనవేసుకున్న అనుబంధం వారిని కుటుంబంగా మార్చింది. సభలు, సమావేశాల్లో ఆత్మీయంగా ఉంటూ.. ఆలోచనలు పంచుకుంటూ మమేకమయ్యారు. చూస్తుండగానే ఐదు సంవత్సరాల పదవీకాలం గడచిపోవడం వారిని ఉద్వేగానికి గురిచేసింది. ఎంపీపీగా, ఎంపీటీసీలుగా ఇన్నాళ్లు కలిసిమెలిసి పొందిన అన భూతులను నెమరువేసుకుంటూ వీదలేక వీడిపోయారు. జూలై 4న వీరి పదవీకాలం ముగుస్తుండడంతో వీడ్కోలు స్వీకరించారు. అంతకు ముందు మండల సమావేశంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలందిసు న్నామని పిహెచ్సీ వైద్యాధికారి కమలహాసన్ తెలుపగా, సీజనల్ వ్యాధులు, పాము కాటుకు సరైన మందులు అందుబాటులో ఉన్నాయా అని ఎమ్మెల్యే ప్రశించగా అందుబాటులో ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. అంగన్వాడీ కేంద్రలతో పాటుకేజీబీవీలు, ప్రభుత్వ పాఠశాలల్లో కాంట్రాక్టర్లు చిన్న సైజు కోడి గుడ్లు సరఫరా చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయని, సంబందిత అధికారులు నాణ్యమైన పెద్ద సైజు గుడ్లు సరఫరా చేసేటట్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు, మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటుతో పాటు డిజిటల్ లైబ్రరీ కోసం నూతన భవనం నిర్మించాలని రఘునాథపల్లి ఎంపీటీసీ పెర్నే ఉష కోరారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మీతో కలిసి పని చేసే అవకాశం రాకున్న వీడ్కోలు సమావేశానికి హాజరయ్యారని తెలిపారు, రఘునాథపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు, మండలంలో ని ఎనిమిది తండాల గ్రామపంచాయతీలకు రూపాయలు 25 లక్షల చొప్పున గ్రామ పంచాయతీ నిర్మాణం కోసం నిధులు కేటాయించానని తెలిపారు,

◆ జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)



2లో..

# రఘునాథపల్లి మండలాన్ని రెండు సంవత్సరాలలో ఆదర్శంగా తీర్చిదిద్దుతా



(మొదటి పేజీ తరువాయి)

మండలంలో 36 కోట్లతో బీటు రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు, అదేవిధంగా రామన్నగూడెం-కోడూరు, కోమల్ల -కంచన పల్లి బీటీ రోడ్ల నిర్మాణం కోసం ఇటీవల పి ఆర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు, అదేవిధంగా కోడూరు -చిటూరు గ్రామాల మధ్యనున్న బ్రిడ్జి నిర్మాణం కోసం త్వరలో నిధులు మంజూరు కానున్నట్లు ఆయన తెలిపారు, సంపూర్ణ అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఆయన కోరారు, మండలాన్ని రెండేళ్లలో అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన తెలిపారు, అనంతరం వీడ్కోలు తీసుకుంటున్న మండల పరిషత్ పాలకవర్గాన్ని ఆయన ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో జడ్పిటిసి బొల్లం అజయ్( మణికంఠ) ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ



గుగులోతు రంగమ్మ బిక్కునాయక్, నిడి గొండ పిఎసిఎస్ చైర్మన్ గంగిడి నరసింహారెడ్డి, ఎంపీటీసీలు కేమిడి రమ్య, శిరీష, కవిత, పేర్న ఉష, గుగులోతు రేనా, బిక్షపతి నాయక్ అల్లిబిల్లి కృష్ణ, సుల్తాన్ దేవేందర్ రెడ్డి, రచ్చ సోమనాథ్ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ షబ్బీర్ మియా తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ పట్టుదల



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ - 30 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి కోడెల విశిష్టత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాగా తెలుసునని, ఇప్పటివరకు జరిగిన చాలా సమావేశాల్లో కోడెల సంరక్షణపై సీఎం చాలాసార్లు ప్రస్తావించారని సీఎం ఓఎస్డీ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తిప్పాపూర్ లోని గోశాలను ఓఎస్డి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేసి, కోడెల సంరక్షణ కొరకు చేపటాల్సిన అంశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో కలసి ఆలయ మీడియాతో మాట్లాడారు. రాజన్న భక్తులు ఎంతో విశ్వాసంతో చెల్లించుకునే కోడె మొక్కుల పట్ల ముఖ్యమంత్రి కి పూర్తి విశ్వాసం, నమ్మకం ఉందని, కోడెల దీనస్థితిని అధ్యయనం చేసే క్రమంలో ఇప్పటికే ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎండోమెంట్ కమిషనర్ గోశాలను సందర్శించడం జరిగిందని అన్నారు. అదే క్రమంలో తాను కూడా గోశాలను పరిశీలించానని అన్నారు. చిన్నగా ఉన్న గోశాల స్థలంలో 1500 కోడెల సంరక్షణ కష్టంగా ఉందని, కోడెల సంరక్షణ కొరకు ఇప్పుడు ఉన్న7 షెడ్లతో పాటు మరో రెండు షెడ్లు వేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 1.11 కోట్లతో గోశాలలో ఫ్లోరింగ్ వేసేందుకు నిధులు మంజూరయ్యాయని, గోశాల అభివృద్ధికి ఇంకెన్ని నిధులు కావాలన్నా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.

కోడెలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి ఆరోగ్య స్థితగతులను పరిశీలిస్తూ, పౌష్టికాహారం అందించడం, బలహీనంగా ఉన్న కోడెలకు వైద్యం చేయించడం కొరకు వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. వీలైతే గోశాలకు వచ్చే కోడెలను వివిధ మఠాలకు, గుర్తింపు పొందిన గోశాలలకు, వ్యవసాయం చేసే రైతులకు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారని, గత 5నెలల క్రితమే రాజన్న ఆలయం, గోశాల అభివృద్ధి కొరకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో గతంలో వెనక్కి వెళ్లిన వి.టి.ఏ.డి.ఏ నిధులు రూ. 20కోట్లను తిరిగి రప్పించడం జరిగిందని, మధ్యలో ఎన్నికల కోడ్ వల్ల అభివృద్ధిలో కొంత ఆలస్యం జరిగిందని అన్నారు. రాజన్నకు కోడె మొక్కులు చెల్లించుకునే భక్తులు ఆరోగ్యంగా, పాలు మరచిన, నిర్ణీత వయసు నిండిన కోడెలను మాత్రమే సమర్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని సంతకాల ఉద్యమం



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 30/ అక్షరం న్యూస్:** నేతకాని కులస్తుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ నేతకాని సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు జాడి ఈశ్వర్ ఆధ్వర్యంలో లక్ష సంత కాల సేకరణ ఉద్యమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఉద్యమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో సిఎం రేవంత్ రెడ్డి నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టు కోవాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తున్న మాకు భూమిపై హక్కులు కల్పించకపోవడం దారుణమని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను నిల దీశారు.ఏజెన్సీ చట్టాలు వర్తింపజేసేలా చట్టాలు తీసుకు రావాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.లేని పక్షంలో అసెంబ్లీ,పార్ల మెంట్ ను ముట్టడిస్తామని హెచ్చ రించారు. ప్రత్యేక కార్పొరేషన్ తో పాటు హైదరాబాద్ లో కుల సంఘ భవనం,మా పిల్లల చదువుల కోసం మినీ గురుకులాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. లక్ష సంతకాల సేకరణ అనంతరం ముఖ్య మంత్రి,ప్రధాన మంత్రి,రాష్ట్రపతి కి సంతకాల ప్రతులను అందజేస్తామని అన్నారు.

## అఖండ భారతావని కోసం వివేకానందుని కల సహకారం చేయడం కోసం బిజెపి పని చేస్తుంది



**జ్యోతి నగర్ జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** అఖండ భారతా వని కోసం వివేకానందుని కల సహకారం చేయడం కోసం బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేస్తుందని బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ అన్నారు. ఎన్టిపిసి శ్రీమయి రెసి రెసిడెన్సిలో శనివారం రాత్రి షాముఖర్జీ జయంతి వేడుకల సందర్భంగా సమావేశం నిర్వహిం చారు. రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి శ్యామ్ శాంతి కుమార్ మాట్లాడుతూ శ్యామ్ ముఖర్జీ స్థాపించిన జన సంఘం నుంచే బిజెపి ఆవిర్భవించిందని అన్నారు. ఆయన త్యాగాలు మర్చిపోలేనివని ఆయన ఆశయ సాధన కోసం అందరూ పని చేయాలని అన్నారు. ప్రపంచంలోనే అఖండ భారతం ఒక ప్రత్యేక విశిష్టత కలిగి ఉందని ఆయన చెప్పారు. దేశంలోని ప్రతి క్షేత్రస్థాయిలో దేశవ్యాప్తంగా షాముఖర్జీ జన్మదిన వేడుకలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ,ఎస్.సి మొర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్,పెద్దపల్లి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి రాష్ట్ర నాయకులు మేర్గు హన్మంతు గౌడ్, గాండ్ల దర్మపురి,క్యాతం వెంకట రమణ,కాశీపేట శివాజీ, కోమల మహేష్ మండ ల అధ్యక్షులు కొమ్ము గట్టయ్య,మిట్టపల్లి సతీష్,గుండబోయిన భూమ య్య,గోపగాని నవీన్ గౌడ్,కోడూరి రమేష్,బానాల స్వామి,తోట కుమార స్వామి,కోమ్మల స్వామి,మూకిరి రాజు,పిడుగు క్రిష్ణ తదితరులు పాల్గోన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

**- పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి**



**చొప్పదండి/ కరీంనగర్, జూన్ 30 (అక్షరం న్యూస్ ):**

డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ పురస్కరించుకొని చొప్పదండి పట్టణ కేంద్రంలో 156 బూత్ పరిధిలో బూత్ అధ్యక్షులు చల్ల అనూష్ ఆధ్వర్యంలో మొక్కలు నాటినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడడం కోసం బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని సూచించారు. మన పూర్వీకులు ఇంటి వద్ద, వ్యవసాయ క్షేత్రాల వద్ద చెట్లు నాటే వారని, కానీ ఇప్పుడున్న తరం వాళు చెట్లు నాటకపోగా ఉన్న చెట్టును నరికి వేయడం కారాణంగానే వాతావరణంలో అనేక రకాల మార్పులు సంభవించి విపత్కర పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లు నాటి వాటిని సంరక్షించాలని అప్పుడే మంచి వాతావరణం (కాలుష్యం లేనటువంటి) ఏర్పడానికి దోహదపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిల్ల శ్రావణ్, జీట్టా కుమార్, జాగిరీ రాజేందర్, ఆకాశ్ ,నిఖిల్ , రవి,మనోహర్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లి ఋణం, భూమి రుణం తీర్చుకోలేనిది

**- అందుకే అమ్మ పేరు మీద ఒక చెట్టు ని నాటండి అని మన్ కి బాత్ కార్యక్రమంలో నరేంద్ర మోడీ**

**జ్యోతి నగర్ జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:**

మన్ కీ బాత్ సందర్భంగా ఆదివారం111 వ ఎపిసోడ్ ని నరేంద్ర మోడీ టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి పలు విషయాలని పంచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో పలు బీజేపీ నాయకులు కలిసి వీక్షించారు. మోడీ దేశ అంతర్జాతీయంగా పలు విషయాలు పంచుకున్నారు. ఝూర?ండ్ లో 1855లో సిద్ధు, ఖానూ అనే ఇద్దరి యువకులు వేల మందిని పోగేసి బ్రిటిష్ వారిని ముప్పు తిప్పలు పెట్టీ రెండేళ్లకు బ్రిటిష్ వారి చేతుల్లో వీరమరణం పొందారు. వారు మరణం పొందిన రోజున హుల్ దివాస్ పేరు మీద ఉత్సవాలు నిర్వహిస్తారు. తల్లి , భూమి రుణం మనం ఎప్పుడు తీర్చుకోలేము. తల్లి పేరు మీద ఒక చెట్టు నాటుదాం అనే కార్యక్రమం దేశ వ్యాప్తంగా చాలా విజయవంతం అయ్యింది. భారత క్రికెటర్లను అతి త్వరలోనే కలవనున్నాను. అలాగే వచ్చే నెల మొదలయ్యే ఒలంపిక్స్ లో ఈసారి కొత్త రంగాలలో కూడా భారత్ పోటీ పడబోతుంది. ప్రజలు వివిధ మధ్యమాల ద్వారా క్రీడాకారులకు ఉత్సాహాన్ని నింపాలని కోరుకుంటున్నాను. కువైట్ దేశం ప్రతి ఆదివారం తమ జాతీయ రేడియో లో హిందీ లో కార్యక్రమాలు చేయండం ఎంతో సంతోషాన్ని ఇస్తుంది. ఇది ఇరు దేశాల మైత్రి కి బలాన్ని చేకూరుస్తుంది అని ఇలా వివిధ అంశాలపై మోడీ గారి ప్రసంగం ఉండడం చాలా ఆసక్తి ని రేకెత్తించింది అని కందుల సంధ్యారాణి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బరుపటి నారాయణ,కందుల సంతోష్,తిప్పని హరీష్,మంత్రి సురేష్,ఆర్కూటి హరీష్,మెండె ఎంకటేష్,ఎం.డి రహీం,తిప్పని స్వామి,తోట సాగర్,నిరోష,గుండు రమ, ఆకాంక్ష, భాగ్య,పద్మ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు అధికారుల దృష్టికి తీసుక వెళ్లాలంటే నామోషిగా ఫీల్ అవుతున్న "కేటీఆర్"

**-నేతన్నల ఆత్మహత్యలు గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే**
**-పేర్లతో సహా భూ కుంభకోణాన్ని బయటపెడతాం**
**-అర్హులైన విలేఖరులకు భూమిని కేటాయిస్తే మాకు అభ్యంతరం లేదు**
**-ఆలీబాబా 40 దొంగల నాయకుడి గా వ్యవహరిస్తున్న కేటీఆర్**
**-సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఫైర్**





**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూన్ 30 (అక్షరం న్యూస్):** ప్రజల సమస్యలు ప్రభుత్వానికి మరియు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలంటే సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ నామోషగా ఫీలవుతూ ఉన్నాడని సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. సిరిసిల్ల పట్టణం శివనగర్ లోని కేకే మహేందర్ రెడ్డి తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సమస్యపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లకుండా ప్రభుత్వ అధికారులకు ఉత్తరాలు రాస్తున్నాడని అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరు మీద రైతన్నల బతుకు ఆగం చేసింది మీరు కాదా! సిరిసిల్లలో నేతన్నల ఆత్మహత్య చావులకు మీరు కారణం కాదా! అంటూ మండిపడ్డారు. బతుకమ్మ చీరల పేరిట నువ్వు పెట్టిన బకాయిలలో 110 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నువ్వు మీ నాయిన్న తాగి తందనాలాడీ ఏడులక్షల కోట్ల అప్పులు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి 70 వేల కోట్లు మిత్తి చెల్లిస్తుందని అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూములు అర్హులకు ఇవ్వకుండా తన కాళ్ళకు అడుగుల మడుగులొత్తే వాళ్లకు కేటాయించాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో కొంతమంది విలేకరులకు అప్పనంగా ప్రభుత్వ భూములు కట్టబెట్టారని అన్నారు. పార్టీలకు అతీతంగా భూమి లేని వారికి ప్రజలకు కానీ విలేకరులకు కానీ అర్హులకు ఇస్తే మాకు అభ్యంతరం లేదని అన్నారు. బద్దన పెల్లిలో 555 సర్వే నంబర్ లో నీ ఎంగిలి మెతుకులు తిన్నవాళ్లకు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పంచిపెట్టి లబ్ధిదారులకు కడుపు కొట్టాడని విమర్శించారు. సిరిసిల్లలో కేటీఆర్ అలీబాబా 40 దొంగల నాయకుడి గా వ్యవహరిస్తు ఊర కుక్కల్ల పెంచి పోషిస్తున్నాడని అన్నారు. త్వరలో సిరిసిల్ల నియోజకవర్గంలోని పేర్లతో సహా భూ కుంభకోణాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నర్సయ్య, వైద్య శివప్రసాద్, బైరినేని రాము, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**- ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**మెదక్ బ్యూరో, నర్సాపూర్, జూన్30(అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా నర్సాపూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 1984-85 సంవత్సరానికి సంబంధించిన నర్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు కలుసుకొని ఒకరికొకరు బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కొందరు ఉద్యోగులుగా స్థిరపడగా.. మరికొందరు వ్యాపాంస్తులుగా స్థిరపడ్డామని తెలిపారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని సంతోషం వ్యక్తం చేశారు. అప్పటి ఉపాధ్యాయులు పాషామియా, మల్లారెడ్డి, అర్జున్, గోవిందమ్మ, సిబ్బంది జోగిరెడ్డి, సయ్యద్ అమీర్, లింగమ య్యలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఉపాధ్యా యులతో పాటు పూర్వ విద్యార్థులు సహపంతి భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు చాలా సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటరమణ, శ్రీనివాస్ గౌడ్, సౌమ్య నాయక్, చత్రు నాయక్, వేణుగోపాల్, ప్రభాకర్, శ్రీనివాస్ యాదవ్, సతీష్, వెంకటేశం, రుక్మిణి, రమాదేవి, ఉమారాణి, రామ్ సింగ్ నాయక్, సల్ల శ్రీనివాస్, కే. శ్రీనివాస్, అశోక్ గౌడ్, బైరయ్య, శ్రీనివాస్, బ్రహ్మానందం, రమేష్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# పాలస్తీనాలోని గాజాపై.. ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

**- ఎస్.ఐ.ఓ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా భారీ ర్యాలీ**




**ఖమ్మం జిల్లా/ కమాన్ బజార్/ జూన్.30/ అక్షరం న్యూస్:** పాలస్తీనాలోని గాజాపై....ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమాన్ని ఆపాలని ఎస్.ఐ.ఓ ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఫలస్తీనాకు సంఘీ భావంగా భారీ ర్యాలీ నిర్వహించారు. పాలస్తీనాకు సంఘీభావంగా ప్లకార్డులు ప్రదర్శించారు. స్థానిక షాదిఖాన నందు నిర్వహించిన ముగింపు సమావేశంలో ఎస్.ఐ.ఓ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్ మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ దాష్టీకాన్ని తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయిల్ గాజాలో సృష్టిస్తున్న మారణహోమం 21వ శతాబ్దంలో మానవాళిపై జరిగిన అత్యంత అనాగరికమైన చర్య అని, వేలాది ముక్కుపచ్చలారని పసివారిని సైతం బలి తీసుకున్న రక్తపిశాచిగా నెతన్యాహు చరిత్రలో మిగిలిపోతాడని విమర్శించారు. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణహోమానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో తీవ్రంగా నిరసన తెలియజేస్తున్నాయని, గాజాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని ఎస్.ఐ.ఓ డిమాండ్ చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎస్. ఐ. ఓ రాష్ట్ర పిఆర్ మీడియా సెక్రెటరీ పైసల్ ఖాన్, క్యాంపస్ సెక్రెటరీ తాజుద్దీన్, జిల్లా అధ్యక్షులు ఆమెర్ ఉసామా, పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ హాలీం జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు జైనుల్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్ సమి, ఖిల్లా, ఇంద్రనగర్, ఇస్లాంపేట అధ్యక్షులు అబ్దుల్ మలిక్, అబ్రార్ అలీ, యంపిజె జిల్లా అధ్యక్షులు ఖాసిం, మైనార్టీ నేత చోటే బాబా మరియు ఎస్.ఐ.ఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంతాల్ ఆదివాసుల తిరుగుబాటును స్మరించుకుందాం..

**- మన భాష, సంస్కృతి, రాజ్యాంగ హక్కుల రక్షణకై పోరాడుదాం...**
**- ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్ )తెలంగాణ రాష్ట్ర నాయకులు జీ. సక్రు...**




**మహబూబాబాద్ /గార్ల /జూన్ 30/అక్షరం న్యూస్:** బ్రిటిష్ వలస వాదానికి వ్యతిరేకంగా జరిగిన భారత స్వాతంత్ర్య పోరాటంలో జూన్ 30 అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని,ఆదివాసులు తిరుగుబాటు చేసి వారి హక్కులకై పోరాడిన రోజు అని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్) రాష్ట్ర నాయకులు జీ .సక్రు అన్నారు.మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని చిన్నకిష్టపురం గ్రామపంచాయతీ ఎస్ టీ కాలనీ గ్రామంలో జరిగిన సభలో జి. సక్రు మాట్లాడుతూ, మన భూములు, మన అడవులు,సహజ వనరుల రక్షణ కొరకై ఐక్యం కావలసిన సమయం అసన్నమైందని సంతాల్ ఆదివాసుల చారిత్రాత్మక తిరుగుబాటును, ఆ పోరాటంలో అమరులైన సిద్దుకాను లాంటి అనేకమంది ఆదివాసి అమరుల త్యాగాలను స్మరించుకొని మన సామాజిక ఆర్థిక పరిస్థితులపై జరుగుతున్న దాడులను ప్రతిఘటించవలసిన అవసరం ఉందని అందుకోసం ఆదివాసులు పోరాడవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, పాపయ్య,సుశీల, కళమ్మ, రాధమ్మ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాములు రాయమల్లు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్బుక్స్ ,స్టేషనరీ పంపిణీ



**భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి/ జూన్.30/ అక్షరం న్యూస్:** నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తేవాలని శ్రీరాములు రాయమల్లు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీరాముల విశ్వనాథ్, లక్ష్మీ దంపతుల ఆకాంక్షించారు. రామవరం 12వ వార్డు (సి.ఆర్.పి క్యాంప్) లో శ్రీరాములు రాయమల్లు చర్లబుల్ ట్రస్ట్ నిర్వాహకులు శ్రీరాముల విశ్వనాథ్, లక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం సుమారు 100మంది స్కూల్ విద్యార్థులకు నోట్బుక్స్ మరియు విద్యార్థులకు ఉపయోగపడే స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ రాయలింగు, బండి భాస్కర్, సంకుబాపన అనుదీప్, మాట్లాడుతూ అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని, ఈనాటి బాలలే రేపటి తరం పౌరులని, నోట్ పుస్తకాలు అందుకున్న విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మరియు సమాజానికి మంచి పేరు తేవాలని, రాబోయే తరాలకు సేవ చేయాలని విశ్వనాథ్ దంపతులను కోరారు. శ్రీరాముల రాయ మల్లు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపయోగపడే ఇంత మంచి కార్యక్రమం నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని, చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఇదే విధంగా సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే పడేలా ముందుకు సాగాలని, ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జెల్లి శ్రీను, ఉమాకాంత్ గంట, మరియు ట్రస్ట్ సభ్యులు వెంకట్ మర్రి కృష్ణ, సంపత్,డేవిడ్, మెల్లం పురుషోత్తం, వేణు, రమేష్,సిరి రాందేవ్, వీరు, రామకృష్ణ, కత్తి శ్రీను, కృష్ణ, మరియు వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెద్దపల్లి టౌన్ జూన్ 30 అక్షరం న్యూస్:** పెద్దపల్లి పట్టణంలోని తెలుగువాడ పెద్దమ్మనగర్ లోని పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమం ఆదివారం రోజు ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని ముదిరాజ్ కులస్తులకు ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వస్తున్న పండగ అని అన్నారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నాను తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వెంకన్న స్వామి సన్నిధికి చేరుకున్న ఫైజాబాద్ భజన మండలి భక్తులు



**మెదక్ బ్యూరో, చిలిపిచెడ్, జూన్30(అక్షరం న్యూస్):** తిరుపతిశ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో శ్రీ హనుమాన్ భజన మండలి ఫైజాబాద్ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో సేవ చేయడానికి వచ్చినటువంటి హనుమాన్ భజన మండలి సేవా భాగ్యం ఏ జన్మలో చేసుకున్న పుణ్యంమో చేయడానికి వచ్చినటువంటి హనుమాన్ భజన మండలి భక్తులు సేవా భాగ్యం కొరకు తిరుపతిలో ప్రజా కార్యక్రమం చేయడం జరిగింది అందులో ప్రతి సంవత్సరం ఒకసారి వెళ్లడం జరుగుతుంది ఇందులో పాల్గొన్న భక్తులు అశ్విని రెడ్డి జనార్దన్ రాముడు రవీందర్ శ్రీశైలం కుమార్ సుభాష్ మధుసూదన్ గౌడ్ యశ్వంత్ రెడ్డి వీరేశం రాజశేఖర్ మహేష్ కుమార్ భజన మండలి భక్తులు పాల్గొన్నారు.

## స్టూడియోను ప్రారంభించిన ఎమ్మెల్యే





**జ్యోతి నగర్ జూన్ 30 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్.టి.పి.సి లో ఆదివారం హెయిర్ డ్రెస్సింగ్ స్టూడియో రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ దంపతులు ముఖ్య అతిథిగా హజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ అధునాతన ఎయిర్ డ్రెస్సింగ్ స్టూడియోలో సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు